
# సాయి రుద్ర యూత్ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం





**చింతపల్లి, సెప్టెంబర్ 15 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చింతపల్లి మండలం మాల్ వీటి నగర్ లోని మాస భాస్కర్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసినటువంటి గణనాథుని మండపం నందు ఆదివారం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నవరాత్రుల్లో భాగంగా ప్రతిరోజు ముమ్మరంగా కొనసాగుతున్న నిత్య పూజలు. గణపయ్య నిమజ్జన ఘడియలు దగ్గర పడుతున్న సందర్భంలో మాజీ జెడ్పిటిసి మాస మంజుల భాస్కర్ దంపతుల ఆధ్వర్యంలో గణనాథునికి వేదమంత్రాలు సాక్షిగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా అన్నదానాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి భారీ ఎత్తున భక్తులు హాజరు కాగా అన్న ప్రసాద వితరణ ఘనంగా జరిగింది. ఆదివారం జరిగిన ఈ అన్నదాన కార్యక్రమానికి మాజీ ఎంపీపీ కొందూరు భవాని పవన్ కుమార్, అంగిరేకుల గోవర్ధన్, కృష్ణ, శ్రీకాంత్, రాజేష్, మదార్, కమిటీ సభ్యులు వంశి, ఆదిత్య, హర్ష, హరి ప్రసాద్, సత్యనారాయణ, శ్రవణ్ రత్నాల వేణు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లివిసిన మతసామరస్యం

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 15 శాసనసభ న్యూస్** వినాయకుడి సేవలో ఓ ముస్లిం సోదరుడు ఆ వాడలో ఉన్న హిందువులతో కలిసి ఎంతో వైభవంగా గణపతి ప్రతిమను ఇప్పించి ప్రత్యేక పూజలలో పాల్గొని లంభోదరుడి సేవలో తన దైవభక్తిని చాటుకున్నాడు. కొండమల్లేపల్లి పట్టణంలో ప్రముఖ జనం సాక్షి దినపత్రికలో విధులు నిర్వహిస్తున్న ఖాజా మొహీనోద్దీన్ కొండమల్లేపల్లి పట్టణంలో గల శివ జ్యోతి నగర్ గణపతి నవరాత్రి ఉత్సవాలకు తన సొంత డబ్బులతో వినాయకుని విగ్రహాన్ని బహుకరించాడు. ఆదివారం నాడు దేవరకొండ డిఎస్పి గిరిబాబు, కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ గౌడ్ శివ జ్యోతి నగర్ మండపం వద్దకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జనంసాక్షి పాత్రికేయుడు ఖాజా మొహినుద్దీన్ ను అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ హిందూ-ముస్లింలు వేరువేరు కాదని భగవంతుని దృష్టిలో అందరూ ఒకటేనని మతసామరస్యం వెల్లివేసేలా ప్రతి పండుగను ఇలా కలిసిమెలిసి జరుపు కోవడం ఆనందాయకమన్నారు. వినాయకుని ఆశీస్సులు ఎల్లవేళలా ఆయనకు ఆయన



కుటుంబ సభ్యులకు ఉండాలని ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివజ్యోతి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మహేశ్‌కుమార్ గౌడ్

**మహేష్ కుమార్ గౌడ్ ను సత్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్**

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 15 శాసనసభ న్యూస్** తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. గాంధీభవన్‌లో పలువురు కాంగ్రెస్ నేతల సమక్షంలో పీసీసీ పగ్గాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సహా పలువురు మంత్రులు, ఏఐసీసీ నేతలు తదితరులు పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నుంచి పీసీసీ అధ్యక్ష బాధ్యతలను మహేశ్‌కుమార్ గౌడ్ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో గాంధీభవన్‌లో సందడి నెలకొంది. సీఎం రేవంత్‌రెడ్డి సహా మంత్రులు, కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ పలువురు ఏఐసీసీ నేతలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు మహేశ్‌కుమార్ గౌడ్ గన్‌పార్కు నుంచి ర్యాలీగా గాంధీభవన్‌కు వచ్చారు. ర్యాలీ పెద్దఎత్తున వాహనాలు, గుర్రాలు, బగ్గీ వాహనాలు, ఆదివాసీల నృత్యాలు, బోనాలు, శివ సత్తుల ప్రదర్శనలతో అంగరంగ వైభవంగా కాంగ్రెస్ రాష్ట్ర అధిష్టానం సమక్షంలో బాధ్యతలు స్వీకరించడం జరిగింది.



# లోయపల్లి గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**మంచాల, సెప్టెంబర్ 15 శాసనసభ న్యూస్ ప్రతినిధి** లోయపల్లి గ్రామం లో గ్రామ శాఖ కన్వీనర్ మోర శ్రీశైలం గ ఆధ్వర్యంలో ఆదివారం నాడు భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా ఉపాధ్యక్షులు దన్నే బాషయ్య , మండల అధ్యక్షులు పాండాల జంగయ్య విచ్చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పొలగొని కొండల్ ముదిరాజ్, సభ్యత్వ నమోదు మండల కన్వీనర్ బండి రాజా గౌడ్, యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి గౌర వెంకటేష్ గారు,బూత్ అధ్యక్షులు చెరుకు రాజు,సుంకరి మహేష్,గోపాగోని రమేష్,చెరుకు జంగయ్య, సీనియర్ నాయకులు కావాలి వెంకటయ్య,పొలగొని రామ



చంద్రయ్య, ఎళ్లేంకి జంగయ్య,కలగోని శేఖర్, కారింగు రాజు,కర్నాటి సురేష్,మహేష్, జనార్దన్, పలువురు కార్యకర్తలు పాల్గోన్నారు.

## ప్రాంతీయ అంశం పార్టీ వాయిస్సా.. సొంత వ్యవహారమా?

**హైదరాబాద్ :** కారు పార్టీలో ఏం జరుగుతోంది? అంతర్గత కలహాలు ఆ పార్టీని చుట్టుముట్టాయా? కొద్దిరోజులుగా ఎడముఖం పెడముఖంగా ఉన్ననేతలతో కేసీఆర్‌కు దూరం పెరిగిందా? కౌశిక్‌రెడ్డి వ్యవహారంతో కారు పార్టీ రెండు ముక్కలైందా? కౌశిక్ ప్రాంతీయ అంశం పార్టీ వాయిస్సా.. సొంత వ్యవహారమా? సొంతంగా మాట్లాడితే పార్టీ సస్పెండ్ చేస్తుందా? ఇవే ప్రశ్నలు తెలంగాణ రాజకీయ నేతలను వెంటాడుతున్నాయి. కష్టాలు వచ్చినప్పుడే దెబ్బ మీద దెబ్బ తగులుతుంది. కాస్త కోలుతున్న తర్వాత సమస్యలు కొలిక్కివస్తాయి. కానీ కారు పార్టీకి పవర్ పోయిన నుంచి వరుసగా దెబ్బలు తగులుతున్నాయి. రాష్ట్రంలో పార్టీ అధికారం కోల్పోవడం.. నేతలు వెళ్లిపోవడం, ఇప్పుడు అంతర్గత కలహాలు వెంటాడుతున్నాయి. దీన్ని హ్యాండిల్ చేయలేక గులాబీ బాస్ సతమతమవుతున్నారు. అసలే బోలెడు సమస్యలతో గింజుకుంటున్న కారు పార్టీ.. కౌశిక్ వ్యవహారంతో ఆ పార్టీ రెండుగా చీలిపోయిందనే వాదన బలంగా వినిపిస్తోందిబీఆర్ఎస్ రెండుసార్లు అధికారంలోకి రావడానికి గ్రేటర్ హైదరాబాద్ ప్రజలు కీలకపాత్ర పోషించారు. కేసీఆర్ మంచి చేస్తారని నమ్మారు. పెద్దాయన ఉండగా అంతా మంచి జరుగుతుందని భావించారు.

## గణేష్ నిమజ్జనం కు ఏర్పాట్లు పూర్తి :- ఎస్ ఐ సతీష్

**దేవరకొండ సెప్టెంబర్ 15 శాసనసభ న్యూస్ ప్రతినిధి :-** నేరేడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ పుష్కర ఘాట్ వద్ద గణేష్ నిమజ్జనం కొరకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఎస్ ఐ సతీష్ తెలిపారు, పుష్కర ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన క్రెన్ వద్దనే గణేష్ నిమజ్జనం చేయాలి అన్నారు, పుష్కర ఘాట్ వద్ద నీళ్ల లోకి ఎవరు కూడ వెళ్ళవద్దు నీళు పాకూరి పాట్టి జారి క్రిందపడిపోతున్నారు, పోలీస్ సిబ్బంది, వాలింటర్స్ ను అందుబాటులో ఉంటారు భక్తులు జాగ్రత్తగా ఉండాలని కోరారు

## వినాయకుడి కృప ప్రతి ఒక్కరు పై ఉండాలి



**చింతపల్లి, సెప్టెంబర్ 15 శాసనసభ ప్రతినిధి** విఘ్నాలు తొలగి ప్రజలు సుభిక్షంగా ఉండాలని వింజమూర్ బాలగణేష్ కమిటీ సభ్యులు అన్నారు. చింతపల్లి మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుపుకోవాలని హిందూ ధర్మాన్ని కాపాడాలని వింజమూరు శివాజీ నగర్ కాలనీలో కొలువుదీరిన గణనాధుని దగ్గర అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని నవరాత్రి ఉతలల్లో భక్తిశ్రద్ధలతో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ఘనంగా నవరాత్రులు జరుపుకోవాలని సూచించారు ప్రజలందరూ భక్తి భావంతో పూజలు జరుపుకోవాలని కోరారు అదేవిధంగా వినాయక చవితి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ప్రజలంతా పూజలు చేసుకోవాలని అన్నారు. విఘ్నాలు తొలగించే వినాయక దీవెనలు మండలంలోని ఉన్న హిందువుల పై ఉండాలని మంచి వర్షాలు పడి పాడిపంట పండాలని కబేలాదారుల నుండి గోమాతను కాపాడాలని దేవాదాయ భూములను ఇతర మతస్తులకు చెందకుండా కాపాడాలని వినాయకుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బాల గణేష్ ఉత్సవ కమిటీ వింజమూర్ శివాజీ నగర్ సభ్యులు వినాయకుని వేడుకోవడం జరిగింది.

## ఉప్పర పెద్దులు మృతి చాలా బాధాకరం



**మంచాల, సెప్టెంబర్ 15 శాసనసభ న్యూస్ ప్రతినిధి** సంస్థాన్ నారాయణపురం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పలలింగస్వామిని పరామర్శించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ సంస్థాన్ నారాయణపురం గ్రామంలో ఈనెల 7వతేదిన అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పల లింగ స్వామి తండ్రి. ఉప్పల పెద్దులు మరణ వార్త తెలుసుకొని లింగ స్వామి నివాసానికి వెళ్లిపరామర్శించి ఉప్పల పెద్దులు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించిశ్రద్ధాంజలి ఘటించిన ఇబ్రహీంపట్నంనియోజకవర్గం కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి. రహీం,షరీఫ్ సంస్థాన్ నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైకని నరేందర్ యాదవ్, అందే. నరేష్ యాదవ్, వైయస్ అర్ యువసేన నాయకుడు లొంగరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## చింతకుంట్ల గణనాథని సేవలో టీపీసీసీ సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, దూదిపాల శ్రీనివాస్ రెడ్డి



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్15 శాసనసభ న్యూస్** కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామంలో ఒకటవ వార్డులో కొలువై ఉన్న గణనాధుని సేవలో, అదేవిధంగా మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దుదీపాలా వేణుధర్ రెడ్డి, దుదీపాలా శ్రీనివాస్ రెడ్డి. కొండ మల్లేపల్లి... చింతకుంట్ల గ్రామ పంచాయితీ పరిధిలోని శాతవాహన 1వార్డులో శ్రీగణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యములో ఆదివారము గణనాధుని సన్నిధిలో మహా అన్నదాన ప్రసాద కార్యక్రమము నిర్వహించడం జరిగింది. భక్తులు హాజరై అన్న ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంగ శంకర్, దాసరి కొండల్, దాసరి శంకరయ్య,బొమ్ము వసుదేవులు, బొమ్ము రమేష్, హరి, సక్కని వెంకటేష్, గుండాల అంజి, టేకులపల్లి వెంకటయ్య, గుండాల కొండల్, శవ్వ సైదులు, కొప్పోల్ శివ, వారితో గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## పట్నం నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాల్లో మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 15 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ఆదివారం వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు అభిషేక్ రెడ్డి. తుర్క యాంజాల్ మున్సిపాలిటీ, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ లలో వివిధ కాలనీలలో వినాయక మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలం లోని మజీద్ పూర్ గ్రామంలో బోనాల ఉత్సవాలు, రాగన్న గూడ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న యువ నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి. ఆయన వెంట భారీగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



